# మియాట్‌లో 'స్ట్రోక్ రెస్టోర్ సెంటర్'!



శస్త్ర చికిత్స చేయించుకున్న కళావతి, శ్రీనివాసరావులతో మియాట్ వ్యవస్థాపకులు డాక్టర్ మోహన్‌దాస్ తదితరులు

**చెన్నై, న్యూస్‌టుడే:** మెదడుకు సంబవించే పోటు (స్ట్రోక్)కు సకాలంలో చికిత్స అందించేలా చెన్నైలోని మియాట్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా 'స్ట్రోక్ రెస్టోర్ సెంటర్'ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మోహన్ దాస్ ఆ కేంద్రం లక్ష్యాలను వివరించారు. ఇది చాలా ప్రమాదకరమని, దాన్ని చాలా మంది సకాలంలో గుర్తించకుండా సమయాన్ని వృథా చేస్తారన్నారు. సకాలంలో రోగిని తమ వద్దకు తీసుకు రాగలిగితే ఉపయోగం ఉంటుందన్నారు. ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ కృష్ణన్ బాలగోపాల్ మాట్లాడుతూ మెదడులో రక్తం గడ్డలను స్టెంట్ ద్వారా బయటకు తీసేయవచ్చన్నారు. ఈ సెంటర్‌లో రోగులకు అత్యవసరంగా శస్త్ర చికిత్సలు అన్ని వేళలా చేస్తారని, అనుమానం ఉంటే ఆసుపత్రి అత్యవసర ఫోన్ నెంబరు 1057109 కాల్ చేయాలని సూచించారు. స్ట్రోక్ వచ్చిన కళావతి, శ్రీనివాసరావు అనే రోగులకు ఈ కేంద్రం ద్వారా విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. వారికి ఆసుపత్రి ఛైర్మన్ మల్లికా మోహన్‌దాస్ అభినందనలు తెలిపారు. సమావేశంలో ఆసుపత్రి రేడియాలజిస్టు డాక్టర్ మురళి కూడా పాల్గొన్నారు.